
మాదాపూర్ మైహోంభూజా వద్ద నిమజ్జన వేడుకల్లో రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్, నాయకుడు సాయికుమార్ తదితరులు


వేంకటేశ్వరనగర్‌కాలనీ భారీ గణపతి వద్ద అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ కార్పొరేటర్ బి.భారతీనాయక్, బాబానాయక్, రాములు చౌహాన్


వేంకటేశ్వరనగర్‌కాలనీలో పూజలు చేసిన కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి


బంజారానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గణనాథుడికి పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి దూడల రవిగౌడ్, నిర్వాహకులు బాబునాయక్, హరినాయక్, విజయ్


కల్యాణలక్ష్మి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మహేశ్వరి

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

బేగంపేట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బేగంపేట డివిజన్‌కు చెందిన ఎనిమిది మందికి కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ టి.మహేశ్వరితో కలిసి మంగళవారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.


ఇందిరానగర్‌లో పూజలు నిర్వహించిన కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర



వెంగళరావునగర్ అయ్యప్ప మైదానంలో పూజలు చేసిన బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకాల దీపక్‌రెడ్డి, దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, కాలనీ అధ్యక్షుడు చిలకల వెంకటేశ్వరరావు


వెంగళరావునగర్ కాలనీలో పూజలు చేసిన కార్పొరేటర్ దేదీప్య, నిర్వాహకుడు నర్సింగరావు


మయూరిమార్గ్‌లో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సురేష్‌కుమార్ యాదవ్


మోడల్ కాలనీలో భక్తి గీతాలను ఆలపిస్తున్న చిన్నారులు

గణేశా.. నమోస్తుతే


ఖైరతాబాద్ గణేశ్

బంజారాహిల్స్/బేగంపేట/ఎర్రగడ్డ/వెంగళ రావునగర్/ఖైరతాబాద్, సెప్టెంబరు 2 (ఆంధ్ర జ్యోతి): ఏకదంతుడి నవరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం పలు మండపాల వద్ద అన్నదానం చేశారు. బంజారాహిల్స్ విజయగణ పతి ఆలయంలో స్వామి వారికి డ్రైఫ్రూట్‌లతో అలంక రణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫిలింన గర్ చౌరస్తాలో యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ అన్నదానం జరిగింది. ఇందిరానగర్‌లో నెలకొల్పిన వినాయకుడిని కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, బంజా రాహిల్స్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, వెంకటేశ్వరనగర్‌కా లనీలో వినాయక మండపాలను కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి సందర్శించి పూజాధికాల్లో పాల్గొన్నారు. కాగా, వాతావరణం వర్షమయంగా ఉండడంతో ఆది, సోమవారాల కంటే ఖైరతాబాద్ గణేశ్ వద్ద భక్తులు కాస్త తక్కువగానే కనిపించారు.


జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోని గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ ఎంప్లాయీస్ యూనియన్ (జీహెచ్ఎంఈయూ) కార్యాలయంలో నిర్వహించిన మహాగణపతి పూజలో కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ పాల్గొన్నారు. అనంతరం యూనియన్ అధ్యక్షుడు ఊదరి గోపాల్‌తో కలిసి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

భారీ గణపతికి నైవేద్యాలు


నైవేద్యాలు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

ఖైరతాబాద్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఖైరతా బాద్ గణపతికి ప్రతిరోజూ నైవేద్యాలు పెట్టి భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేస్తున్నారు. మంగళవారం స్వయంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తహసీల్దార్లతో కలిసి నైవేద్యాలను సమర్పించారు. అనంతరం వాటిని సాయంత్రం వరకు భక్తులకు పంపిణీ చేశారు. కాగా, అడ్ హక్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజూ పెద్ద ఎత్తున అన్నదా నాలు, ప్రసాదాల పంపిణీ జరుగుతున్నాయి.

గురువారం వరకే దర్శనాలు..

ఖైరతాబాద్ గణపతి దర్శనానికి గురువారం అర్ధరాత్రి 12 గంటల వరకే అనుమతిస్తామని పోలీసులు తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి షెడ్డు విప్పే పనులు ప్రారంభ మవుతాయని, ఆ సమయంలో భక్తులను దేవుడి ముం దుకు అనుమతించడం కుదరదని తెలిపారు. ఈ విష యమై కమిటీ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.


ఖైరతాబాద్ భారీ గణపతిని దర్శించుకున్న సనత్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కోట నీలిమ, విశాల్ సుధాం


ఎర్రగడ్డలో పూజలు చేసిన డాక్టర్ పీవీ రవిశేఖర్‌రెడ్డి, కూకట్‌పల్లి సీఐ కేవీ సుబ్బారావు ఎస్ఐ రామకృష్ణ


ఫిలింనగర్ చౌరస్తాలో అన్నదానం చేస్తున్న యువజన సంఘం నాయకులు


బంజారాహిల్స్‌లోని విజయగణపతి ఆలయంలో డ్రై ఫ్రూట్స్ అలంకరణలో వినాయకుడు

హుండీ లెక్కింపు



వరుసగా రెండో సంవత్సరం ఖైరతాబాద్ గణపతి వద్ద హుండీ లెక్కింపులు జరుగుతున్నాయి. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ, ఖైరతాబాద్ శ్రీ గణేశ్ ఉత్సవ కమిటీల ప్రతి నిధుల సమక్షంలో ఉదయం నుంచి రాత్రి వరకు హుండీ లను లెక్కించారు. 7 రోజుల్లో దాదాపు రూ.20 లక్షలను భక్తులు సమర్పించినట్లు ప్రతినిధులు తెలిపారు.


అన్నదాతకు ఆత్మీయ సత్కారం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బక్కని నర్సింహులు, అశోక్ కుమార్

రైతన్నను బతికించాలి : బక్కని

పంజాగుట్ట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పెరుగుతున్న జనాభాకు అను గుణంగా అన్నదాతల సంఖ్య పెరగడం లేదని, రైతన్నకు అండ కరువైందని, వారిని బతికించాలని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. ఎర్రమంజి ల్‌లోని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశ్రాంత వ్యవసాయ శాఖ అధికారి అశోక్ కుమార్, సంస్థ వ్యవస్థాపకుడు పి.రాజేంద్రతో కలిసి ఈనెల 14న నిర్వహించనున్న అన్నదాతకు ఆత్మీయ సత్కారం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రావు, వి.గంగాధర్, పి.వంశీకృష్ణ, నాగేంద్ర, నరేష్ పాల్గొన్నారు.


ధర్నా చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మద్దతు తెలుపుతున్న ఆర్.కృష్ణయ్య

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి

ఖైరతాబాద్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ఆదర్శ పాఠశా లల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 6 నెలల జీతాలను తక్షణమే విడు దల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి గుజ్జ కృష్ణ ఆధ్వ ర్యంలో తెలంగాణ మోడల్ స్కూల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన తెలిపారు. ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పర్మినెంట్ ఉద్యోగులకు ఇచ్చినట్టుగానే జీతాలను నెలనెలా సక్రమంగా చెల్లించాలని ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు. అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలు అవినీతికి పాల్పడుతున్నా యని, ఏజెన్సీలను రద్దు చేసి ప్రభుత్వమే డైరెక్ట్‌గా జీతాలు చెల్లించాలన్నారు. ధర్నా అనంతరం ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో ప్రతినిధి బృందం ఉన్నతాధికారు లవగా, మొదటి విడతలో 3 నెలల జీతాలు వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మోడల్ స్కూళ్ల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ప్రతి నిధులు వెంకటేష్, యాదగిరి, కొండయ్య, నందగోపాల్, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలా వెంకటేష్, రామకృష్ణ, రవి, నిఖిల్ పాల్గొన్నారు

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్

పంజాగుట్ట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఈడీపీ కేవలం వర్క్‌షాప్ కాదని, విద్యార్థుల ఆలోచనా విధానాన్ని మార్చే రియల్-టైమ్ లెర్నింగ్ అనుభవ మని హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(హెచ్ఎంఏ) అధ్యక్షుడు అల్వాలా దేవేందర్‌రెడ్డి అన్నారు. భారతదేశ జనాభాలో 65 శాతం కంటే ఎక్కువ 35 సంవత్సరాల్లోపు యువత ఉన్నారని, వారి చేతుల్లోనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉంటుందని ఆయని తెలిపారు. మంగళవారం పంజాగుట్ట నాగార్జున హిల్స్‌లోని లండన్ మేనేజ్‌మెంట్ అకాడమీలో హెచ్ఎంఏ మూడు రోజులపాటు నిర్వహించ నున్న ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం(ఈడీపీ)ను ఆయన ప్రారం భించారు. కార్యక్రమంలో హెచ్ఎంఏ కార్యదర్శి వాసుదేవన్, మాజీ అధ్యక్షుడు అధ్యక్షుడు చంద్రశేఖర్, నగేష్, విశ్వనాథం, శివధర్ సోమ, రవి చాడ, హెచ్ఎంఏ సీఓఓ శివరామ్ టికురు, లండన్ మేనేజ్‌మెంట్ అకాడమీ ప్రిన్సిపాల్ సుప్రియా శ్రీవాస్తవ, షితా వార్ష్నే, అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

బంజారాహిల్స్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ స్కాల ర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాసాల ముట్టడికి నాయకులు పిలుపునిచ్చారు. నాయ కులు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఓ దశలో మంత్రుల నివాసాల్లోకి చొచ్చుకువెళ్లేందుకు ప్రయత్నించగా అక్కడే ఉన్న బంజారాహిల్స్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకు న్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన విద్యావిధానం అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.


పద్మ పటేల్‌కు సభ్యత్వం ఇస్తున్న పురుశోత్తమరావు పటేల్

మున్నూరు కాపు మహిళలు ఎదగాలి

పంజాగుట్ట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మున్నూరు కాపు మహిళలు రాజకీయంగానూ, ఆర్థికంగానూ, సామాజికంగానూ ఎదగా లని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషో త్తమరావు పటేల్ అన్నారు. మంగళవారం సంఘం రాష్ట్ర కార్యా లయంలో ఆయన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి పద్మ పటేల్, మహిళలకు ఆయన సభ్యత్వం ఇచ్చారు. మహిళలను సంఘటిత పరిచి బలమైన మహిళా శక్తిని రూపొందిస్తామని పద్మ పటేల్ పేర్కొన్నారు. కార్యక్ర మంలో సంఘం నాయకులు ఆకుల సంధ్యారాణి పటేల్, తోట జ్యోతి పటేల్, జి.ఉమా పటేల్, హెచ్‌జీ పటేల్, శైలజ పటేల్ పాల్గొన్నారు.

ప్రతీ నెల రాబడి అంటూ మోసం

బంజారాహిల్స్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఒక్కసారి డబ్బు కడితే ప్రతీ నెల రాబడి వస్తుందని ఆశ చూపించి వ్యవసాయ శాఖ ఉద్యోగిని మోసం చేశారు సైబర్ నేరగాళ్లు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.10 ఉదయ్‌నగర్‌లో నివసించే గోపిరెడ్డి మహేశ్వర్ వ్యవసాయ శాఖ ఉద్యోగి. గత నెలలో అతడికి ఓ వ్యక్తి ఫోన్ చేసి అనాథ శరణా లయం నుంచి మాట్లాడుతున్నట్టు చెప్పాడు. రూ. 10,157 కడితే ప్రతీ నెల రూ.11 వేలు ఖాతాలో జమ అవుతాయని చెప్పాడు. నమ్మిన మహేశ్వర్ డబ్బు కట్టాడు. కానీ, డబ్బు ఖాతాలో జమ కాలేదు. ఫోన్ చేయగా ఎవరూ స్పందించలేదు. మోసపోయినట్టు గ్రహించిన బాధి తుడు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కంపెనీ డబ్బు సొంత ఖాతాలోకి మళ్లింపు

- ఉద్యోగిపై కేసు నమోదు

బంజారాహిల్స్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కంపెనీ డబ్బును సొంత ఖాతాలోకి మళ్లించుకున్న ఉద్యోగిపై కేసు నమోదైంది. కుత్బుల్లాపూర్ శ్రీనివాసనగర్‌కు చెందిన రాకేశ్‌రెడ్డి జూబ్లీహిల్స్‌లోని కాశీ ఎంటర్ ప్రైజెస్‌లో సేల్స్ ఎగ్జిక్యూటివ్. గతేడాది జూన్ 28న ఆయన ఉద్యోగం మానేశాడు. గత నెలలో ఆడిటింగ్ చేయగా రాకేశ్‌రెడ్డి కంపె నీకి బయటి నుంచి రావాల్సిన రూ.93,300 సొంత ఖాతాలోకి మళ్లించి నట్టు తేలింది. సంస్థ నిర్వాహకుడు ఆర్యన్‌సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణకు యత్నం

- రెండు రియల్ సంస్థలకు చెందిన వ్యక్తుల మధ్య ఘర్షణ
- రూ.400 కోట్ల స్థలం వ్యవహారంలో కొత్త ట్విస్ట్


స్థలాన్ని పరిశీలిస్తున్న పశ్చిమ మండలం డీసీపీ విజయ్‌కుమార్

బంజారాహిల్స్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్‌లో రూ.400 కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలమది. కొంత కాలంగా ఓ వ్యక్తి స్థలం తనదేనంటూ పలు మార్లు ఆక్రమించేందుకు యత్నించాడు. రెవెన్యూ అధికారులు అడ్డుకొని సూచిక బోర్డు పెట్టారు. కోర్టు కూడా స్టేటస్ కో ఇచ్చింది. కాగా, స్థలంపై తమకు అగ్రిమెంట్ ఉందని ఓ సంస్థకు చెందిన ప్రైవేట్ సైన్యం స్థలంలోకి వెళ్లారు. కాదు మాదేనంటూ గతంలో ఆక్ర మించేందుకు ప్రయత్నించిన వ్యక్తికి చెందిన మనుషులు తిష్ట వేశారు. రెండు వర్గాల మధ్య ఘర్షణ జరగడంతో పోలీ సులు రంగ ప్రవేశం చేసి పలువురిని అదుపులోకి తీసుకున్నారు. బంజారా హిల్స్ రోడ్డు నెంబర్.10 జలమండలి రిజర్వాయర్ పక్కన ఐదెకరాల ప్రభుత్వ స్థలం ఉంది. గతంలో ఈ స్థలాన్ని ఆక్రమించేందుకు పార్థసారథి ఆయన కుమారుడు విజయ్‌భార్గవ్ పలుమార్లు ప్రయత్నించారు. షేక్‌పేట రెవెన్యూ అధికారులు అడ్డుకొని సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. వీరిపై బంజారాహిల్స్‌లో నాలుగు కేసులు కూడా నమోదయ్యాయి. ఇదిలా ఉండగా, రెండు రోజుల క్రితం కింగ్‌డమ్ ఇన్‌ఫ్రా అనే సంస్థకు చెందిన కొంతమంది స్థలం డెవలప్‌మెంట్‌కు తమ వద్ద అగ్రిమెంట్ ఉందంటూ అక్కడ తిష్ట వేశారు. ప్రభుత్వ సూచిక బోర్డును తొలగించారు. విషయం తెలుసుకున్న విజయ్‌భార్గవ్ సంస్థ వీఆర్ ఇన్‌ఫ్రాకు చెందిన మనుషులు ఈనెల 1న అక్కడకు చేరుకు న్నారు. రెండు వర్గాల మధ్య మాటామాట పెరిగి ఘర్షణ పడ్డారు. సమాచారం అందుకున్న బంజారా హిల్స్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోగా కొంతమంది పారిపో యారు. మిగతా వారిని అదుపులోకి తీసుకున్నారు. విషయం తెలియగానే పశ్చిమ మండలం డీసీపీ విజయ్‌కుమార్, ఏసీపీ సామల వెంకట్‌రెడ్డి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇరువర్గాలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహానేత వైఎస్ఆర్

- వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన ప్రముఖులు


పంజాగుట్టలో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి


వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న అంజన్‌కుమార్ యాదవ్, నాయకులు నవీన్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు

హైదరాబాద్ సిటీ/బంజారాహిల్స్/బేగంపేట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మహానేత అని పలువురు పేర్కొన్నారు. మంగళ వారం వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి, చిత్రపటాలకు వారు నివా ళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎల్లారెడ్డిగూడలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు గొంటి శ్రీని వాస్ యాదవ్ ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహాన్ని టీపీసీసీ వర్కింగ్ ప్రెసి డెంట్ అంజన్‌కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీని ప్రవేశ పెట్టి పేదలకు కార్పొరేట్ వైద్యం అందించారని తెలి పారు. ఆయన ఆశయ సాధనకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రంథా లయ సంస్థ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, కార్పొరేటర్ వనం సంగీతాయాదవ్, బీసీ సంఘం నేత చిన్నశ్రీశైలం యాదవ్, సమైక్యాంధ్ర సమితి పార్టీ అధ్యక్షుడు కుమా ర్‌చౌదరి యాదవ్, కాంగ్రెస్ నాయకుడు నవీన్‌యాదవ్ పాల్గొన్నారు. లేబాకు నారాయణరెడ్డి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అమీర్‌పేటలోని ఆశ్రయ్ ఆకృతి సంస్థ విద్యార్థులకు అల్పా హారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షుడు ఎల్.విజయకృ ష్ణారెడ్డి, సభ్యురాలు తేజస్విని మాట్లాడుతూ వైఎస్ ప్రజలపై చెరగని ముద్ర వేశారని తెలిపారు.

క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం

బంజారాహిల్స్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజ కవర్గానికి చెందిన క్యాన్సర్ బాధితుడు రాజుకు నియోజకవర్గ కాంగ్రెస్ నాయ కురాలు కంజర్ల విజయలక్ష్మి బాసటగా నిలిచారు. మంగళవారం ఆయనను పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. భవిష్యత్‌లో వైద్యం, ఇతర ఖర్చుల నిమిత్తం అవసరమైతే మరింత సాయం చేస్తానని ప్రకటించారు.


బోరబండ డివిజన్ బంజారా నగర్‌లో సీసీ రోడ్డు పనులను జీహెచ్ ఎంసీ అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ ఎం.డి.బాబా ఫసియు ద్దీన్ పరిశీలించారు. జీహెచ్ఎంసీ సర్కిల్-19 ఈఈ భద్రు నాయక్, డీఈఈ భానుచందర్, ఏఈఈ భరత్ పాల్గొన్నారు.

● బోరబండ, ఆంధ్రజ్యోతి

విశేష సేవలకు అవార్డులు

పంజాగుట్ట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): వీరనారి పొణకా కన కమ్మ పేరును భారతరత్న అవార్డుకు సిఫారసు చేసిన సీఎం రేవంత్‌రె డ్డికి పొణకా కనకమ్మ ఆశయ సాధన సమితి, కవికోకిల దువ్వూరి రామి రెడ్డి విజ్ఞాన సమితిలు ధన్యవాదాలు తెలిపాయి. కవికోకిల దువ్వూరి రామి రెడ్డి 130వ జయంతి, పొణకా కనకమ్మ 134వ జయంతి సందర్భంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ఏడుగురికి అవార్డులు ఇవ్వను న్నట్లు సమితి కన్వీనర్ బి.సురేంద్రనాథ్ రెడ్డి ప్రకటించారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో అవార్డుల ఎంపిక కమిటీ అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయుడు పాశం యాదగిరి, మాజీ ఎమ్మెల్యే వి.శ్రీరాములు, కమిటీ ఉపాధ్యక్షుడు కొండా లక్ష్మీకాంత్‌రెడ్డి, తదితరులతో కలిసి అవార్డుల కరప త్రాన్ని ఆవిష్కరించారు. ప్రతీ సంవత్సరం వివిధ రంగాలలో విశేష సేవలు చేసిన ఏడుగురికి అవార్డు తో పాటు 25 వేల నగదు బహుమతి ఇవ్వడం ఆనవాయితీ అని సురేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. అవార్డుల కోసం అరు లైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. సమా వేశంలో మంజునాథ షైన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ హెచ్.ఎన్ మంజునాథ రెడ్డి, పల్లిపాడు గణేశం, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం : ఎమ్మెల్యే శ్రీగణేష్

మారేడుపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : డాక్టర్ వైఎస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా పికెట్‌లోని క్యాంపు కార్యాలయంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం, ఆరోగ్యశ్రీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి పేదల గుండెల్లో దేవుడయ్యారని అన్నారు. అదేవిధంగా రైతన్నలు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకోవడాన్ని గుర్తించి భారతదేశ చరిత్రలోనే ఒకే దఫాలో సంపూర్ణ రుణమాఫీ చేసిన చరిత్ర డాక్టర్ వైఎస్ఆర్‌దని పేర్కొన్నారు. పేద విద్యార్థులు డబ్బులు లేక చదువులు మధ్యలోనే ఆపివేయడంతో వారు పేదరికంలోనే మగ్గుతున్నారనే విషయాన్ని గుర్తించి ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసి దళిత, గిరిజన అగ్రకులాల పేదబిడ్డలు కూడా ఉన్నత చదువులు చదివేలా వెన్నుదన్నుగా నిలిచిన గొప్ప మహనీయుడని కొనియాడారు.

నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు : ఏసీపీ


అడ్డగుట్టలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న తుకారాంగేట్ పోలీసులు

అడ్డగుట్ట, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : గణేశ్ నవరాత్రుల సందర్భంగా నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని గోపాలపురం డివిజన్ ఏసీపీ సుబ్బయ్య తెలిపారు. మంగళవారం సాయంత్రం 7 గంటలకు తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ నుంచి అడ్డగుట్ట మజీద్, మొండి బండనగర్ బస్తీ, టీచర్స్ కాలనీ, ఈస్ట్‌మారేడుపల్లి, అడ్డగుట్ట మీదుగా తిరిగి తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ వరకు దాదాపు వందమంది పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ఫ్లాగ్ మార్చ్‌లో తుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సైలు జ్యోతి, కిరణ్, డీఐ శ్రీనివాస్, రామకృష్ణ, కిరణ్, యశోధర్‌లు పాల్గొన్నారు.



నివాళి

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని బొల్లారం డౌటన్‌బజార్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీవి బాల్‌రాజ్, నరేందర్, సతీష్, వినోద్, గాంధీ, రాజేష్ తదితరులు ఉన్నారు. - తిరుమలగిరి, ఆంధ్రజ్యోతి

కన్నుల పండువగా సహస్ర దీపార్చన


శివలింగ రూపంలో సహస్ర దీపార్చన

చిలకలగూడ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆకీషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిలకలగూడ మున్సిపల్ మైదానంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడి మండపంలో సహస్రలింగ దీపార్చన కన్నుల పండువగా నిర్వహించారు. శివ లింగ ఆకారంలో వెలిగించిన వేయి దీపాలంకరణ చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం మహిళలు కుంకుమార్చన భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా యువమోర్చా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, దిశ కమిటీ సభ్యురాలు శారదా మల్లేష్, బీజేపీ నాయకులు వెంకటేష్ గౌడ్, శివాజీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు తాడ్‌బండ్ దేవాలయం హుండీ లెక్కింపు

బోయినపల్లి, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ తాడ్‌బండ్ ఆంజనేయస్వామి దేవస్థాన హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి నరేందర్ మంగళవారం తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు సీసీ కెమెరాలు, పోలీసుల నిఘాలో దేవాదాయ అధికారులు సిబ్బంది భక్తుల సమక్షంలో హుండీ లెక్కించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆలయానికి విరాళాలు అందించాలనుకునే భక్తులు కార్యాలయంలో సంప్రదించి రశీదులు పొందాలని, ఇతరులను నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా నరేందర్ మీడియాకు వెల్లడించారు.

క్రైమ్ కార్నర్

యువతి అదృశ్యం


మనీష(ఫైల్)

రెజిమెంటల్‌బజార్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మందులు తీసుకురావడానికి బయటకు వెళ్లిన యువతి అదృశ్యం కావడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. సోమవారం రాత్రి 9 గంటల సమయంలో మనీష(21) తల్లికి మందుల కోసం బండిమెట్‌కు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదు. ఆమె దగ్గర ఫోన్ ఉన్నప్పటికీ స్విచ్ఛాఫ్ ఉంది. ఆమె ఆచూకీ తెలియకపోవడంతో తల్లి మార్కెట్ పోలీసులను ఆశ్రయించింది. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : రైలు పట్టాల పక్కనే గుర్తుతెలియని, కుళ్లిపోయిన మృతదేహాన్ని రైల్వే పోలీసులు మార్చురీకి తరలించారు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం బీబీనగర్ - ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ మధ్య రైలు పట్టాల వద్ద గుర్తుతెలియని 40 ఏళ్ల వ్యక్తి కుళ్లిపోయిన సితిలో ఓ వ్యక్తి మృతదేహం పడి ఉందని రైల్వే కీ మెన్ సికింద్రాబాద్ రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రైలుకింద పడి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య


పట్నాయక్ (ఫైల్)

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : వ్యక్తి గత కారణాలతో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన చర్లపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ డేవిడ్ రాజు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ ప్రాంతానికి చెందిన బుక్యా పట్నాయక్(28) హైదరాబాద్‌లో ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. సోమవారం చెంగిచెర్లలో ఉంటున్న సోదరి ఇంటికి వచ్చాడు. మంగళవారం వ్యక్తిగత కారణాలతో చర్లపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి జేబులో లభించిన అడ్రస్ ద్వారా తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వ్యక్తిగత కారణాలతోనే ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని రైల్వే పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో పూజలు చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్


నూతన్ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో పూజలు నిర్వహించిన జంపన ప్రతాప్


వినాయకుడిని దర్శనం చేసుకుంటున్న నార్త్ జోన్ అడిషనల్ డీసీపీ అశోక్


రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ బోయిగూడలో ఏర్పాటు చేసిన మండపంలో పూజలు నిర్వహించిన మాజీమంత్రి మర్రి శశిధర్‌రెడ్డి తదితరులు

విఘ్నేశ్వరుడికి విశేష పూజలు

బౌద్ధనగర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): గణపతి నవరాత్రోత్సవాలు ఏడోరోజు ఘనంగా జరుగుతున్నాయి. ఆయా మండపాల్లో ఏర్పాటుచేసిన గణనాథులు నిత్యపూజలందుకుంటున్నారు. సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లో పలు ప్రాంతాల్లో మంగళవారం అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. పార్శీగుట్ట వీరభద్రియ కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ, కులసంఘం అధ్యక్షుడు మల్లారి సునీల్‌కుమార్, మల్లారి అనిల్‌కుమార్‌లు ప్రత్యేక పూజలు చేశారు. మధురానగర్‌కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బ్రహ్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లో ఏర్పాటుచేసిన మండపాల్లో బీఆర్ఎస్ యువనాయకుడు తీగుళ్ల రామేశ్వర్‌గౌడ్ పూజలు చేశారు.

బోయినపల్లిలో..

గణపతి నవరాత్రులను పురస్కరించుకుని బోయినపల్లి పోలీస్ స్టేషన్ వద్ద రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్య గణపతి బోయినపల్లి సికింద్రాబాద్ ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఈ వేడుకలకు మంగళవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రాము గౌడ్, ప్రభుకుమార్ గౌడ్, సత్యనారాయణ, మునిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

● న్యూ బోయినపల్లి నూతన్ కాలనీ సంజీవయ్య సొసైటీలో బోయినపల్లి రెడ్ టైగర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం, మారుతి నగర్, మలాని కాలనీలో నెలకొల్పిన గణేష్ మండపాలను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాకేష్, యాదగిరి, చిన్న, శివ, నిఖిల్, నిఖాంత్, అరుణ్, హరికృష్ణ, నవీన్, దినేష్, మణికంఠ, చిట్టెమ్మ, లక్ష్మీ హేమలత తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో..

నవరాత్రి ఉత్సవాలు బొల్లారం, తిరుమలగిరిలలో వైభవంగా కొనసాగుతున్నాయి. అనంతరం మధ్యాహ్నం సాయంత్రం అన్నప్రసాదాల వితరణను నిర్వాహకులు చేస్తున్నారు. బొల్లారం సాధన మందిర్ వద్ద ఆర్యసమాజ్ ప్రాంగణంలో పంచముఖి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం అందరిని ఎంతగానో ఆకర్షిస్తోంది. ఇక్కడ ఏర్పాటు చేసిన మండపంలో నార్త్ జోన్ అడిషనల్ డీసీపీ అశోక్, తిరుమలగిరి డివిజన్ ఏసీపీ రమేష్‌లు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

రాంగోపాల్‌పేట్‌లో..

నల్లగుట్ట కాచీబౌలీలో సాయినాథ్, దుర్గేష్ సింగ్(లడ్డూ), లక్ష్మన్, మహేష్, హితేన్ సింగ్, జైజీత్ సింగ్, బాలు, చోటుల మిత్ర బృందం హ్యాండ్ మేడ్ గణేష్ ఉత్సవ కమిటీ పేరిట నెలకొల్పే వినాయక మండపం ప్రత్యేకంగా ఉండాలనే ఆలోచనతో ముందుకు కదిలారు. అనుకున్నదే తడవుగా అందరూ కలిసి వినాయకుని ముందు భక్తులు ఎందుకు గుంజీళ్లు తీస్తారో అనే కథాంశం తెలిపే విధంగా మండపాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. విష్ణుమూర్తి గణనాథుడు, శివుడు, పార్వతుల ముందు గుంజిళ్ళు తీసే విధంగా విగ్రహాలను ఏర్పాటు చేశారు.


కాచీబౌలీలో ఏర్పాటు చేసిన వినాయకుడితో నిర్వాహకులు



హరిజన బస్తీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూజలందుకుంటున్న గణపయ్య


దశావతారంలో దర్శనం ఇస్తున్న వినాయకుడు


శ్రీనివాస్‌నగర్‌లో శ్రీగజానన ఏవీకే ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం


మెట్టుగూడలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎ.ఆర్.కృష్ణ తదితరులు


చిలకలగూడలో టీమ్9 మండపంలో పూజలు చేస్తున్న లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ తదితరులు


మోండా డివిజన్ బండిమెట్, ఆదయ్యనగర్, మారుతివీధి, శివాజీనగర్, రెజిమెంటల్‌బజార్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు


వారాసిగూడలో డిమాన్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ వినాయకుడు


లడ్డూను వేలంపాటలో దక్కించుకున్న ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు వేణుగోపాల్

గణపతి లడ్డూ రూ.28,000

తిరుమలగిరి సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి లాల్‌బజార్ శ్రీనగర్ కాలనీలో గరుడ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద లడ్డూ వేలంపాట నిర్వహించగా రూ.28వేలకు ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు వేణుగోపాల్ దక్కించుకున్నారు. మండప నిర్వాహకులు ఆయనకు లడ్డూను అప్పగించి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

అడ్డగుట్ట తుకారాంగేట్‌లో రూ.18,100

తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పక్కన ఉన్న మండపంలోని గణపతి లడ్డూ రూ.18,100 ధర పలికింది. వేలంపాటలో అడ్డగుట్ట లంబాడీ బస్తీకి చెందిన మణ్యం నాయక్, లక్ష్మి దంపతులు రూ.18,100 పాట పాడి లడ్డూను దక్కించుకున్నారు. రవి నాయక్, వసంత, రాంబాబు, బీమా, సిద్దు, శ్రీను నాయక్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

మానవతావాది వైఎస్సార్

రెజిమెంటల్‌బజార్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మానవతావాది అని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీపీసీసీ లీగల్‌సెల్, ఆర్‌టీఐ, హ్యూమన్ రైట్స్ కన్వీనర్, హైకోర్టు న్యాయవాది సుదీర్ చాట్ల అన్నారు. మంగళవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా సికింద్రాబాద్ అమృతవాణి బిల్డింగ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాధా మాథ్యూస్, విల్సన్ సింగం, ఆదం డెక్కపాటి, అబ్రహం పాల్గొన్నారు.

ఓయూ పెన్షనర్ల కోసం కొత్త యాప్


యాప్ పనితీరుపై చర్చిస్తున్న ఓయూ అధికారులు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీ పెన్షనర్ల కోసం వార్షిక జీవన ధ్రువీకరణ ప్రక్రియను సులభతరం చేయడానికి జీవన్ ప్రమాణ్ ఆధారిత ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ కొత్త విధానం 2025 నవంబర్ 1 నుంచి అమలులోకి వస్తుంది. ఈ వ్యవస్థ ద్వారా పెన్షనర్లు తమ "డిజిటల్ లైఫ్ ఎగ్జిస్టెన్స్" సర్టిఫికెట్లను సమర్పించవచ్చు. పెన్షనర్లు తమకు సౌకర్యవంతమైన ఆండ్రాయిడ్ మొబైల్ యాప్, నేషనలైజ్డ్ బ్యాంకులు, పోస్ట్ ఆఫీసులు, మీ సేవ కేంద్రాలు ఈ నాలుగు ఎంపికల ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌ను సమర్పించవచ్చు. ఈ సర్టిఫికెట్ సమర్పణకు పెన్షనర్లు తమ ఆధార్ కార్డు, ఉస్మానియా యూనివర్సిటీ పెన్షన్ ఆఫీసు అందించిన పెన్షన్ నంబర్, యూనివర్సిటీ వద్ద నమోదైన బ్యాంకు ఖాతా వివరాలను సమర్పించాలి. ఈ యాప్‌ను ఓయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ ఎస్.జితేంద్ర కుమార్ నాయక్, పెన్షన్ ఆఫీసు ఏఆర్ ఎన్.స్నేహలత, నోడల్ ఆఫీసర్ డాక్టర్ జె.ఉపేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

చిలకలగూడ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకుల ధర్నా


చిలకలగూడ చౌరస్తాలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు

బౌద్ధనగర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్ట్ కేసును ప్రభుత్వం సీబీఐకి అప్పగించడాన్ని నిరసిస్తూ మంగళవారం స్థానిక శాసనసభ్యుడు తీగుళ్ల పద్మారావుగౌడ్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ కార్పొరేటర్లు, సికింద్రాబాద్ నియోజకవర్గ నాయకులు, మహిళలు ధర్నాను నిర్వహించారు. కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, సునీత, లింగాని ప్రసన్నలక్ష్మి నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు, సీఎం ఫొటోలను పట్టుకుని సీతాఫల్‌మండి ఎమ్మెల్యే కార్యాలయం నుండి చిలకలగూడ చౌరస్తా వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం చిలకలగూడ చౌరస్తాలో బైఠాయించి ధర్నా నిర్వహించారు. సీఎం దిష్టిబొమ్మను దహనం చేయటానికి ప్రయత్నించగా చిలకలగూడ పోలీసులు వారిని అడ్డుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్‌తో సంతృప్తి చెందని సీఎం కేసును సీబీఐ అప్పగించటాన్ని తీవ్రం ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శైలేందర్, అనిల్‌కుమార్, బెజ్జంకి రాజేశ్, పాకసాయి, అశ్విన్, నవీన్‌కుమార్, సతీష్‌కుమార్, సునీల్‌ముదిరాజ్, అమర్, జాకీర్ పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించండి


రైల్వే డీఆర్ఎం గోపాలకృష్ణకు వినతిపత్రం సమర్పిస్తున్న రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ డివిజన్‌లో పెండింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దక్షిణమధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యదర్శి రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం రైల్వే డీఆర్ఎం గోపాలకృష్ణను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో ఉద్యోగులకు సకాలంలో ప్రమోషన్లు ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికులకు టూల్ కం రెస్ట్ గదులు పెట్రోలింగ్ హట్స్ నిర్మాణం, రన్నింగ్ స్టాఫ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రంలో పేర్కొన్నామన్నారు. డీఆర్ఎంను కలిసిన వారిలో యూనియన్ సికింద్రాబాద్ డివిజనల్ అధ్యక్షుడు ఖాజబాబా, అసిస్టెంట్ డివిజనల్ కార్యదర్శి సీసీఎస్ అధ్యక్షుడు చిలుకు స్వామి, జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యుడు బచ్చలి శ్రీనివాస్, వివిధ బ్రాంచ్ కార్యదర్శులు యుగేందర్, సమ్మయ్య, సంపత్, అంజియాదవ్, బాలముని, డిల్లీరావు, వెంకటేష్‌లు ఉన్నారు.



బోయినపల్లిలో ధర్నా

కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి పేరిట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై నిందలు మోపుతూ సీబీఐకి కేసు అప్పగించడాన్ని నిరసిస్తూ మంగళవారం కంటోన్మెంట్‌లోని అన్నానగర్ చౌరస్తా వద్ద బోయినపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్ తదితరులు పాల్గొన్నారు. - సికింద్రాబాద్, ఆంధ్రజ్యోతి


అంబర్‌నగర్‌లో వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న మహిళలు

ఉచిత వైద్యశిబిరం

బౌద్ధనగర్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జామై ఉస్మానియా అంబర్‌నగర్‌లో మంగళవారం అపోలో గ్రామర్ హైస్కూలులో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రి, అపోలో స్కూలు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో స్థానిక ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వైద్యపరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అపోలో గ్రామర్ హైస్కూల్ కరస్పాడెంట్ మంచాల రఘు, ప్రిన్సిపాల్ యుగళ, శ్రీసాయి విద్యాలయ హైస్కూల్ కరస్పాడెంట్ వెంకటేశ్, డాక్టర్లు స్నేహ, యోగేశ్, ఎంఈ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన


నృత్య ప్రదర్శన ఇస్తున్న నిఖిత

రెజిమెంటల్‌బజార్, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ గణేష్ టెంపుల్‌లో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయి. సోమవారం రాత్రి బడుగు నిఖిత ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన అందరిని అలరింపచేసింది. పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో కూచిపూడి నృత్యంలో డిప్లొమా పూర్తి చేసి ప్రస్తుతం కోఠి ఉమెన్స్ కాలేజ్‌లో డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నానని, తన గురువు రమేష్ బాబు అని తెలిపింది.